




APTEL/2015/65279

# V న్యూస్

మన ఊరు - మన వార్తలు

తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com

Postal Reg.No. MPM/L22/VNEWS/19-21








సంపుటి : 6 సంచిక : 307 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 15-05-2020 శుక్రవారం పేజీలు :4 వెల : రూ.3/-


## రైతు భరోసాపై సీఎం జగన్ సమీక్ష

**(విన్యూస్, అమరావతి) :** లాక్‌డౌన్ ఎగ్జిట్ ప్రక్రియలో అనుసరించాల్సిన వ్యూహంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కోవిడ్ -19 నివారణా చర్యలు, రైతు భరోసా కేంద్రాలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం ఆళ్ల నాని, మంత్రి మోపిదేవి వెంకటరమణ సహా సీఎస్ నీలం సాహ్ని, డీజీపీ గౌతం సవాంగ్, వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా కంటైన్‌మెంట్ క్లస్టర్లలో అనుసరించాల్సిన ఎగ్జిట్ వ్యూహంపై సీఎంకు...అధికారులు ప్రతిపాదనలు వివరించారు. వలస కూలీలకు ఆకలి బాధలు లేకుండా భోజనం, తాగునీరు సదుపాయాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని, నడుచుకుంటూ వెళ్తున్న వారిని గుర్తించి స్వస్థలాలకు పంపించడంపై ఆలోచన చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఇక లాక్‌డౌన్ ఎగ్జిట్ ప్లాన్‌లో భాగంగా థియేటర్లు, సినిమా హాళ్లు, రెస్టారెంట్లు, ప్రజా రవాణా, విద్యా సంస్థలు..వీటిలో కూడా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటూ కార్యకలాపాలు ఎలా కొనసాగించాలో నిర్దిష్ట విధానాలు (ఎస్‌ఓపీ) సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. వీటిపై ప్రణాళికను అందించాలని సూచించారు. (కరోనా నివారణ చర్యలపై వైఎస్ జగన్ సమీక్ష)

**ఆంక్షలు కఠినంగా కొనసాగింపు..**

ఇప్పటి వరకూ రాష్ట్రంలో 290 కంటైన్‌మెంట్ క్లస్టర్లు ఉండగా, వీటిలో 75 క్లస్టర్లలో 28 రోజులుగా కొత్త కేసులు నమోదు కాలేదు. వాటిని డీ నోటిఫై చేసి సాధారణ కార్యకలాపాలకు అనుమతివ్వాలని సమావేశంలో నిర్ణయించారు. కేసుల సంఖ్య, విస్తరణ అధికంగా ఉన్న 22 క్లస్టర్లలో 500 మీటర్లుల కంటైన్‌మెంట్ ఏరియా, 500 మీటర్ల బఫర్ కలుపుకుని 1 కిలోమీటర్ పరిధిలో కంటైన్‌మెంట్ ఆపరేషన్స్‌తో పాటు ఇక్కడ ఆంక్షలు కఠినంగా కొనసాగించాలని సీఎం? జగన్ ఆదేశించారు.

మరొక 103 క్లస్టర్లలో (10, అంత కంటే తక్కువ కేసులు నమోదైన ప్రాంతాలు) 200 మీటర్లు మేర కంటైన్‌మెంట్, 200 మీటర్ల బఫర్ ఏరియాలు ఉండగా, ఇక్కడ కూడా ఆపరేషన్స్ కొనసాగనున్నాయి. 90 డార్మంట్ క్లస్టర్లలో (గడచిన 14 రోజుల్లో



కేసులు నమోదు కాని ప్రాంతాలు) 200 మీటర్ల కంటైన్‌మెంట్ ఏరియా అమలు కానుంది. కొత్తగా కేసులు రాని పక్షంలో మే 31 తర్వాత ఆ క్లస్టర్లలో సాధారణ కార్యకలాపాలకు అనుమతిస్తారు.

**36 పాజిటివ్ కేసులు నమోదు**

రాష్ట్రంలో ఉదయం 9 గంటలవరకూ 36 పాజిటివ్ కేసులు నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. ఇవే కాకుండా వివిధ రాష్ట్రాలనుంచి రాష్ట్రానికి వచ్చిన వారిలో మరో 32 కేసులు నమోదు అయ్యాయన్నారు. ముంబై నుంచి వచ్చిన వారికి 29, ఒడిశా-2, బెంగాల్ -1 కేసులుగా నమోదు అయ్యాయన్నారు. ముంబై నుంచి అనంతపురం వచ్చిన వారికి అలాగే, మహారాష్ట్ర నుంచి వచ్చిన వాళ్లలో పాజిటివ్ కేసులు అధికంగా ఉంటున్నాయన్నారు.

**వలస కూలీలపై మానవతా దృక్పథం**

ఇతర రాష్ట్రాల నుంచి రాష్ట్రంలోకి ప్రవేశించి, రాష్ట్రం మీదుగా ఒడిశా, జార?ండ్, బిహార్ లాంటి రాష్ట్రాలకు సుదీర్ఘ దూరం నడుచుకుంటూ వెళ్తున్న కూలీలు, ఘటనలపై సమీక్షా సమావేశంలో సీఎం జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. చాలామంది అవగాహన లేక శ్రామిక రైళ్ల కోసం నిరీక్షించలేక నడుచుకుంటూ వెళ్తున్నారని, వ్యవస్థీకృతంగా ఉంటే కనుక ఆయా రాష్ట్రాలతో మాట్లాడి పంపించడానికి అవకాశం ఉంటుందని అధికారులు వెల్లడించారు. చెక్ పోస్టుల వద్ద గుర్తించిన పక్కనే ఉన్న సహాయ కేంద్రాలకు పంపిస్తున్నట్లు తెలిపారు. అయినా సరే.. కొంతమంది రోడ్ల వెంట నడుచుకుంటూ వచ్చేస్తున్నారని సీఎం దృష్టికి తెచ్చారు. అయితే అలాంటి వారిని వాళ్ల స్వస్థలాలకు పంపడంపై ఆలోచన చేయాలని ముఖ్యమంత్రి జగన్ అధికారులను ఆదేశించారు. వారికి ఆకలి బాధలు లేకుండా భోజనం, తాగునీరు సదుపాయాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్దిష్ట దూరంలో భోజనం, తాగునీరు వారికి అందించేలా చూడాలన్నారు.

**జూలై 1 నాటికి ప్రతి పీహెచ్‌సీకీ ఒక బైక్**

టెలీ మెడిడిసిన్‌ను మరింత పటిష్టంచేసే చర్యల్లో భాగంగా ప్రతి పీహెచ్‌సీకి ఒక బైక్‌ను జులై 1 నాటికి అందుబాటులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. అదే రోజు 108,104 అంబులెన్స్‌లు 1060 ప్రారంభంతో పాటుగా బైక్ సర్వీసులు కూడా ప్రారంభం కానున్నాయి. టెలిమెడిసిన్ ద్వారా ప్రిస్కిప్షన్ ప్రకారం మందులు డోర్ డెలివరీ చేయడానికే బైక్‌ల వినియోగించనున్నారు.

## టికెట్లన్నీ రద్దు: రైల్వేశాఖ

**(న్యూఢిల్లీ) :** కరోనా వైరస్ వ్యాప్తికి అడ్డుకట్ట వేసే క్రమంలో భాగంగా దేశవ్యాప్త లాక్‌డౌన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. మూడోసారి ప్రకటించిన లాక్‌డౌన్ మే 17వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో జూన్ 30వ తేదీ వరకూ బుక్ చేసుకున్న అన్ని రైల్వే టికెట్లను రద్దు చేస్తున్నట్లు రైల్వేశాఖ ప్రకటించింది. జూన్ 30వ తేదీలోగా ప్రయాణించడానికి వీలుగా మార్చి 25వ తేదీ కన్నా ముందు బుక్ చేసుకున్న టికెట్లన్నీ రద్దు అవుతాయని తెలిపింది. టికెట్ల సొమ్ము తిరిగి ప్రయాణికుల ఖాతాల్లో జమ అవుతుందని వెల్లడించింది.

అయితే, వలస కూలీలను సొంతు ఊళ్లకు చేర్చేందుకు ఏర్పాటు చేసిన శ్రామిక్ ప్రత్యేక రైళ్లలో బుక్ చేసుకున్న టికెట్లు రద్దు కావు. అదే విధంగా ఇటీవల ప్రారంభించిన 15 ప్రత్యేక రైళ్లకు సంబంధించిన టికెట్లకు ఇది వర్తించదు. ప్రస్తుతం ఐఆర్‌సీటీసీలో టికెట్లు బుక్ చేసుకునే ప్రతి ప్రయాణికుడి గమ్య స్థానాల చిరునామాను కూడా సేకరిస్తున్నారు. దీని వల్ల ప్రయాణికులు ఎక్కడ ఉంటారో సులభంగా గుర్తించవచ్చు. ఈ మేరకు ఆన్‌లైన్ రిజర్వేషన్‌లో మార్పులు చేశారు.

## దేశమంతా 'వన్ నేషన్.. వన్ రేషన్': నిర్మలా సీతారామన్

**(విన్యూస్, అమరావతి) :** కరోనా మహమ్మారి విజృంభణతో కుదేలైన దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపిరిలూదేందుకు కేంద్రం ప్రకటించిన రూ. 20లక్షల కోట్ల భారీ ఆర్థిక ప్యాకేజీ రెండో రోజు వివరాలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ ప్యాకేజీలో భాగంగా ఈ రోజు తొమ్మిది విభాగాల కేటాయింపులను ఆమె మీడియాకు వివరించారు. వలస కార్మికులు, వీధి వ్యాపారులు, స్వయం ఉపాధి, చిన్న, సన్నకారు రైతులు, ముద్ర యోజన, హౌసింగ్, ఉద్యోగ కల్పన తదితర అంశాలకు సంబంధించిన కేటాయింపుల వివరాలను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 'సకాలంలో రుణాలు చెల్లించే రైతులకు మే 31 వరకు వడ్డీ రాయితీ పొడిగిస్తున్నాం. సన్న కారు రైతులకు తక్కువ వడ్డీ రేటుకే రుణాలు గిరిజనులకు ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. కిసాన్ కార్డుదారులకు రూ. 25వేల కోట్ల రుణాలు. దేశంలో 3 కోట్ల మంది రైతులకు రూ. 4.22లక్షల కోట్ల రుణాలు ఇప్పటికే మంజూరుచేశాం. ఈ రుణాలపై మూడు నెలల మారటోరియం కల్పిస్తున్నాం. రైతులకు 25లక్షల కిసాన్ క్రెడిట్ కార్డులు అందజేశాం. గ్రామీణ బ్యాంకులు, సహకార బ్యాంకులకు మార్చిలో రూ. 29,500 కోట్లు ప్రభుత్వం రీఫైనాన్స్ చేసింది. ఇంతటితో వ్యవసాయరంగానికి సాయం ముగిసినట్టు కాదు" అని వివరించారు.



**దేశమంతా ఒకే కనీస వేతనం ఉండేలా చేస్తాం..**

"వలస కార్మికులు ఉన్న చోటే కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకొని ఉపాధి పొందవచ్చు. దేశంలో ప్రస్తుతం 30 శాతం మందికే కనీస వేతనం అందుతోంది. దీన్ని సార్వజనీనం చేయాలని నిర్ణయించాం. రాష్ట్రాల మధ్య కనీస వేతనంలో వ్యత్యాసాలు ఉన్నాయి. దేశమంతా ఒక్కటే కనీస వేతనం ఉండేలా చేస్తాం. వసల కార్మికులందరికీ ఆరోగ్య పరీక్షలు చేయించాలని నిర్ణయించాం. వలస కార్మికులందరినీ ఏజెన్సీల ద్వారా కాకుండా నేరుగా తీసుకొనేలా వెసులుబాటు కల్పిస్తాం. సంస్థలు, కంపెనీలన్నీ నేరుగా కార్మికులను నియమించుకొనేలా ఏర్పాటు. 10 మందికి పైగా ఉపాధి కల్పించే సంస్థలన్నింటికీ ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తాం. సుదూర ప్రాంతాల్లో ఉపాధికి వెళ్తున్న కార్మికులకు నైపుణ్యం పెంచేలా ప్రత్యేక కార్యక్రమాలు రూపొందిస్తాం. ఎస్‌డీఆర్ఎఫ్ కింద రాష్ట్రాలకు ఇప్పటికే రూ. 11,002 కోట్లు కేటాయించాం" అని చెప్పారు.

**ఆగస్టు నాటికి వన్ నేషన్.. వన్ రేషన్ కార్డు..**

"' ఒకే దేశం - ఒకే రేషన్ కార్డు' విధానం ప్రజా పంపిణీ విధానంలో కొత్త విప్లవం తీసుకొస్తుంది. రేషన్ కార్డు ఉన్న వారు ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చు. రేషన్ కార్డుదారులందరికీ ఉచితంగా ఆహార ధాన్యాలు పంపిణీ చేస్తాం. ఒక్కో వ్యక్తికి 5కిలోల చొప్పున బియ్యం, గోధుమలు పంపిణీ చేస్తాం. ఒక్కో కార్డుపై కిలో పప్పు ధాన్యాలు, రేషన్ కార్డు లేనివారు కూడా బియ్యం, గోధుమలు, పప్పు పొందవచ్చు. వలస కార్మికులు ఎక్కడ ఉన్నా.. కార్డు లేకున్నా ఉచితంగా ఆహార ధాన్యాలు పొందవచ్చు. రేషన్ కార్డుదారులకు 2 నెలలు ఉచితంగా ఆహార ధాన్యాలు పంపిణీ చేస్తాం. ఉచిత ఆహార ధాన్యాల పంపిణీ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే. రేషన్ కార్డు పోర్టబులిటీ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాం. ఆగస్టు నాటికి ఒకే దేశం - ఒకే కార్డు విధానం అమలులోకి తీసుకొస్తాం. మార్చి 31, 2021 నాటికి వంద శాతం రేషన్ కార్డు పోర్టబులిటీ పూర్తవుతుంది. ప్రస్తుతం 63 కోట్ల మందికి ఈ కార్డు వెసులుబాటు వస్తుంది" అని తెలిపారు.

**వలస కార్మికులకు మూడు పూటల భోజనం!**

"పట్టణ పేదలు, వలస కూలీలకు రోజుకు మూడు పూటలా అన్నపానీయాల కోసం కృషిచేస్తున్నాం. సహాయ శిబిరాలు, భోజన ఏర్పాట్లకు రూ. 11వేల కోట్లు రాష్ట్రాలకు కేటాయించాం. వలస కార్మికులకు నగదు పంపిణీ చేశాం. అన్నపానీయాలు అందించేందుకు నిరంతర కృషిజరుగుతోంది. వలస కార్మికులకు ఉపాధి కోసం మే 13 నాటికి 13 కోట్ల పనిదినాలు కల్పించాం. పట్టణ స్వయం సహాయక సంఘాలకు రూ. 12వేల కోట్లు ఇప్పటికే అందించాం. పైసా పోర్టల్ ద్వారా స్వయం సహాయక సంఘాలకు రివాల్వింగ్ ఫండ్ అందించాం. కొవిడ్ సమయంలోనే 7200 నూతన స్వయం సహాయక సంఘాలు ఏర్పడ్డాయి" అని తెలిపారు.

## ఏపీలో జూలై 10 నుంచి 15 వరకు పదవ తరగతి పరీక్షలు

**(విన్యూస్, అమరావతి) :** :పదో తరగతి పరీక్షలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కరోనా వైరస్ నేపథ్యంలో 11 పేపర్లను 6 పేపర్లుగా కుదించింది. భౌతిక దూరం పాటిస్తూ జూలై 10వ తేదీ నుంచి 15 వరకూ పరీక్షలు నిర్వహించనుంది. ప్రతి పేపర్‌కు 100 ?మార్కులు ఉంటాయి. తెలుగు, ఇంగ్లీష్, హిందీ, గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టులకు సంబంధించి ఒక్కో పేపర్ మాత్రమే ఉంటుంది. విద్యార్థుల ఆరోగ్య రక్షణకు అన్నివిధాలా కట్టుదిట్టమైన చర్యలను తీసుకోబోతున్నట్టు వెల్లడించింది. పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు కానీ, తల్లిదండ్రులు కానీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పింది.

కాగా,లాక్‌డౌన్ కారణంగా మార్చి 31 నుంచి జరగాల్సిన పదో తరగతి పరీక్షలను వాయిదా పడిన విషయం తెలిసిందే. కరోనా వైరస్ ప్రబలుతున్న నేపథ్యంలో ఒకటి నుంచి తొమ్మిదో తరగతి వరకు విద్యార్థులందరినీ ప్రమోట్ చేస్తున్నట్లు ఏపీ ప్రభుత్వం



ఇదివరకే ఉత్తర్వులు జారీ చేసింది.

- జూలై 10న ఫస్ట్ లాంగ్వేజ్ (9.30am- 12.45pm)
- జూలై11న సెకండ్ లాంగ్వేజ్ (9.30am- 12.45pm)
- జూలై 12న ఇంగ్లీషు (9.30am- 12.45pm)
- జూలై 13న మ్యాథ్స్ (9.30am- 12.45pm)
- జూలై14న జనరల్ సైన్స్ (9.30am- 12.45pm)
- జూలై 15న సోషల్ స్టడీస్ (9.30am- 12.45pm)

## కరోనాతో జీవించడం అలవాటు చేసుకోవాలి: డబ్ల్యూహెచ్‌వో

**(జెనీవా) :** కరోనా వైరస్‌ను ప్రపంచం నుంచి మటుమాయం చేయలేమని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. చాలా దేశాలు లాక్‌డౌన్ నిబంధనలను సడలిస్తున్న నేపథ్యంలో ప్రజలు కరోనా వైరస్‌తో జీవించటం అలవాటు చేసుకోవాలని అంతర్జాతీయ సంస్థ సూచించింది. అంతేకాకుండా కొవిడ్-19ను సమూలంగా తుడిచిపెట్టడం ఇప్పట్లో సాధ్యం కాని పని అని సంస్థ వ్యాఖ్యానించింది. తొలుత వుహాన్‌లో తలెత్తిన ఈ మహమ్మారి ప్రపంచ దేశాల్లో నలభై లక్షల మందికి పైగా వ్యాప్తించి, సుమారు మూడు లక్షల ప్రాణాలను బలిగొంది. కాగా ఓ కొత్త వైరస్ వ్యాప్తి చెందటం ఇదే తొలిసారి అని... మనిషి దానిపై ఎప్పుడు విజయం సాధించగలడనేది ప్రస్తుతానికి ప్రశ్నార్థకమేనని ప్రపంచ ఆరోగ్య సంస్థ అత్యవసర వ్యవహారాల డైరక్టర్ మైఖేల్ ర్యాన్ అభిప్రాయపడ్డారు.

200 పైగా దేశాల్లో వ్యాపించిన కొవిడ్-19 స్థానిక వైరస్‌గా మారగలదని... ఇది శాశ్వతంగా కనుమరుగవటం అనేది జరగదని ఆయన అన్నారు. మరో ప్రాణాంతక వ్యాధి ఎయిడ్స్‌ను ఉదహరిస్తూ, హెచ్ఐవీని నిర్మూలించలేకపోయినప్పటికీ దానిని ఎలా కట్టడిచేయాలో తెలుసుకున్నాం. అదేవిధంగా కరోనా ఉనికిని కూడా భావించాలని ఆయన అన్నారు. అంతేకాకుండా ప్రపంచ





జనాభాలో సగానికి పైగా లాక్‌డౌన్‌లో ఉన్నారని... ప్రస్తుత సడలింపుల నేపథ్యంలో కొవిడ్ రెండోసారి వ్యాప్తి చెందవచ్చని ఆయన హెచ్చరించారు.

ప్రపంచ దేశాలు కరోనా ఆంక్షలను సరళీకృతం చేస్తున్నప్పటికీ... అప్రమత్తంగా ఉండటం అత్యావశ్యకమని ప్రపంచ ఆరోగ్య సంస్థ అధ్యక్షుడు టెడ్రోస్ అథనోమ్ సూచించారు. మళ్లీ సాధారణ స్థితికి వచ్చేందుకు మనం ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. లాకడౌన్‌తో కరోనాను పూర్తిగా కట్టడి చేసేయవచ్చని లేదా దానిని ఎత్తివేయడమే ఉత్తమం అనే రెండు రకాల ఆలోచనా విధానాలు సరికాదని ఆయన ఆన్నారు. వ్యాక్సిన్‌ను కనుగొనగలిగితే కొవిడ్ కట్టడిలో అది అతిపెద్ద ముందడుగు అవుతుందని.. దానిని అందరికీ అందుబాటులోకి వచ్చేలా చేయటమే మానవాళి ముందున్న పెద్ద కర్తవ్యం అని వివరించారు.

## 78 వేలు దాటిన కరోనా కేసులు

**(విన్యూస్, అమరావతి) :** దేశంలో రోజురోజుకూ కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడచిన 24 గంటల్లో 3722 కొత్త కేసులు నమోదయ్యాయని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. అదే సమయంలో 134 మంది మరణించారని పేర్కొంది. దీంతో దేశ వ్యాప్తంగా ఇప్పటివరకు నమోదైన కేసుల సంఖ్య 78,003కి చేరింది. ప్రస్తుతం 49219 యాక్టివ్ కేసులున్నాయి. ఇప్పటి వరకు 26235 మంది కోలుకొని డిశ్చార్జి అయ్యారు. కరోనా వైరస్ కారణంగా ఇప్పటివరకు మృతిచెందిన వారి సంఖ్య 2,549కి పెరిగింది.

**వలస కార్మికులతో పెరుగుతున్న కేసులు..**




వలస కార్మికులు తమ స్వస్థలాలకు వెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు సడలించడంతో వారంతా స్వస్థలాలకు చేరుకుంటున్నారు. దీంతో ఆయా రాష్ట్రాల్లో కొత్త కేసులు నవోదవుతున్నాయని అధికారులు భావిస్తున్నారు. వలస కూలీలు సామాజిక దూరం పాటించకుండా లారీలు, ట్రక్కుల్లో పరిమితికి మించి ప్రయాణించడం కూడా ఇందుకు కారణమవుతోంది. మహారాష్ట్ర, దిల్లీ, గుజరాత్, తమిళనాడు రాష్ట్రాల్లో కొత్త కేసులు అధికమవుతున్నాయి. గడిచిన 24 గంటల్లో మహారాష్ట్రలో అత్యధికంగా 1,495 కేసులు నమోదవ్వగా తమిళనాడులో 509, గుజరాత్‌లో 364, దిల్లీలో 359, రాజస్థాన్‌లో 200 కేసులు పెరిగాయి.

## ఏపీలో 2100కి చేరిన కరోనా కేసులు

**(విన్యూస్, అమరావతి) :** ఆంధ్రప్రదేశ్‌లో కరోనా వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో 9,256 నమూనాలు పరీక్షించగా 36 పాజిటివ్ కేసులు నిర్ధారణ అయినట్టు వైద్య ఆరోగ్యశాఖ బులిటెన్‌లో తెలిపింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు నమోదైన పాజిటివ్ కేసుల సంఖ్య 2,100కి చేరింది. కరోనాతో ఇవాళ కర్నూలు జిల్లాలో ఒకరు మృతి చెందారు. దీంతో ఇప్పటి వరకు మృతి చెందిన వారి సంఖ్య 48కి చేరింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు 1192 మంది డిశ్చార్జి కాగా, ప్రస్తుతం వివిధ కొవిడ్ ఆసుపత్రుల్లో 860 మంది చికిత్స పొందుతున్నారు. ఇవాళ నమోదైన కేసుల్లో అత్యధికంగా నెల్లూరు జిల్లాలో 15 ఉన్నాయి. దీంతో నెల్లూరు జిల్లాలో కేసుల సంఖ్య 126కి చేరింది.

## కర్నూలులో కేంద్ర బృందం పర్యటన

**(విన్యూస్, కర్నూలు) :** కరోనా వైరస్ విధ్వంసక చర్యలను అరికట్టేందుకు ప్రభుత్వం సూచించిన మార్గదర్శక సూత్రాలను తూచా తప్పకుండా పాటించాలని సంబంధిత అధికారులను కేంద్ర బృందం ప్రతినిధులు ఆదేశించారు. గురువారం నగర శివారు ప్రాంతంలోని కర్నూలు చైతన్య కాలేజ్ కోవిడ్ కేర్ సెంటర్ ను కేంద్ర బృందం పరిశీలించింది. కోవిడ్ కేర్ సెంటర్, ఇన్స్టిట్యూషనల్ క్వారంటైన్ కేంద్రాలలో ప్రభుత్వం సూచించిన కరోనా ప్రోటోకాల్ ప్రకారం బాధితులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. క్వారంటైన్ స్పెషల్ అధికారి, డి ఎఫ్ ఓ అలెన్ చాంగ్ టేరాన్ కోవిడ్ కేర్ సెంటర్ లో చేసిన ఏర్పాట్లపై నివేదించారు.

**వైద్య సదుపాయాలపై కేంద్ర బృందం ఆరా..**

కోవిడ్ కేర్ సెంటర్ లో బాధితులకు ఎలాంటి వైద్య సదుపాయం కల్పిస్తున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కోవిడ్ కేర్ సెంటర్ లో జిల్లా యంత్రాంగం కల్పించిన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేస్తూ



రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో మెడికల్ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, వాలంటీర్లు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి కరోనా వ్యాధి నివారణపై ముమ్మర ప్రచారం చేయాలన్నారు. ప్రజలు భయాందోళనలకు గురి కాకుండా చైతన్యవంతులను చేయాలని వారు సూచించారు. ప్రజలందరూ స్వీయ నిర్బంధంలోనే ఉండి ప్రభుత్వం చేపట్టే పనులకు సహకారం అందించాలని కోరారు. జాయింట్ కలెక్టర్-2 సయ్యద్ ఖాజా మొహిదీన్, కర్నూలు రూరల్ తహశీల్దార్ వెంకటేష్ నాయక్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ భాగ్యరేఖ తదితరులు కేంద్ర బృందం వెంట ఉన్నారు.

# వ్యాధులపై ద్విముఖ పోరు

భారతీయ వైద్య పరిశోధన మండలి, వ్యాధుల నియంత్రణ జాతీయ కేంద్రం నిరుడు జులైలో- ఎబోలా, ఎల్లో ఫీవర్, ఏవియన్ ఇన్ఫ్లుయెంజా వంటి అత్యంత ప్రమాదకర వైరల్ ఇన్‌ఫెక్షన్లపై విస్పష్ట హెచ్చరికలు జారీ చేశాయి. ఆర్నెల్లు తిరిగాయో లేదో, వాటి జాబితాలో లేని కరోనా మహమ్మారి ఉరుములేని పిడుగులా ఊడిపడింది. టైఫాయిడ్, మలేరియా, డెంగీ, స్వైన్‌ఫ్లూ వంటివీ మృత్యు ఘంటికలు మోగించే ఇండియాలో కొవిడ్ కోరసాచడం అక్షరాలా పిడుగుపాటే! 70వేల పైచిలుకు కేసులు, రెండున్నర వేలకు చేరువైన మరణాలతో భీతిగొలుపుతున్న కరోనాపై ఏకోన్ముఖ పోరాటానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సకల శక్తియుక్తులు కూడదీసుకొంటున్న వేళ- సీజనల్ వ్యాధులు ప్రబలనున్నాయన్న సమాచారం- మరింత ఆందోళన కలిగించేదే. సమస్త ప్రజారోగ్య వ్యవస్థలపై కొవిడ్ పెనుభారం మోపిన తరుణంలో మలేరియా, పోలియో వంటి వ్యాధులపైనా దృష్టి సారించక తప్పదని ప్రపంచ ఆరోగ్య సంస్థ పక్షం రోజులనాడే హెచ్చరించింది. ఈ నేపథ్యంలోనే- డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది అవసరమైన చోట్లకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ప్రయాణించగలిగేలా చూడాలని కేంద్రం రాష్ట్రాలను తాజాగా ఆదేశించింది. ఉన్న వైద్య సిబ్బందే కరోనా సవాళ్లను కాచుకోవడంతోపాటు, వ్యాధి నిరోధక టీకాల బాధ్యతను, సీజనల్ వ్యాధుల ఉద్ధృతి నియంత్రణనూ చేపట్టాల్సి ఉందంటూ అన్ని ప్రైవేటు క్లినిక్‌లు, నర్సింగ్ హోమ్‌లు, ల్యాబులూ తెరిచేందుకు చర్యలు తీసుకోవాలనీ స్పష్టంగా సూచించింది. కొవిడ్ కోరలు విరిచే ఔషధం వచ్చేదాకా తక్కిన వ్యాధుల ముట్టడి ఆగేది కాదు. ఈ సంక్లిష్ట పరిస్థితుల్లో ప్రజారోగ్య పరిరక్షణ అక్షరాలా కత్తిమీద సాము!

ఆరోగ్యపరమైన ఉపద్రవాల్ని ఎదుర్కోవడంలో ఇండియా సహా అనేక దేశాలు ఏ మాత్రం సిద్ధంగా లేవన్న ప్రపంచ ఆరోగ్య భద్రతా సూచీ- ఆసియాలో థాయ్‌లాండ్, దక్షిణ కొరియాలే మేలిమి పని తీరు కనబరుస్తున్నాయని విశ్లేషించింది. ముంజేతి కంకణానికి అద్దమెందుకు? మలేరియా, టైఫాయిడ్, హెపటైటిస్, పచ్చకామెర్లు, డయేరియా, కలరా, టీబీ, ఇన్‌ఫ్లుయెంజా వంటి సాంక్రామిక రుగ్మతలే అభాగ్య జనావళిపై కసిగా మృత్యుపాశాలు విసురుతున్న దురవస్థ ఈనాటిది కాదు. వాటికి జతపడి 1990లో 30.5శాతంగా ఉన్న సాంక్రామికేతర వ్యాధులు 2016నాటికి 55.4 శాతానికి పెరిగి సృష్టిస్తున్న జనారోగ్య సంక్షోభం అంతా ఇంతా కాదు. అందరికీ ఆరోగ్యం అందమైన కలగా మిగిలి, పౌష్టికాహార లోపాలే సాంక్రామిక వ్యాధుల ప్రజ్వలనానికి కారణమవుతున్న దశలో కొవిడ్ మహమ్మారి మరింత భయానక వాతావరణాన్ని సృష్టించింది. విషజ్వర లక్షణాలతో విరుచుకుపడే మలేరియా, డెంగీ, స్వైన్ ఫ్లూల మాదిరిగానే కొవిడ్ కూడా దాడి చేస్తుండటంతో- వాస్తవంగా వ్యాధి నిర్ధారణ అయ్యేదాకా రోగులు, వారి సంబంధీకులపై ఉండే మానసిక సామాజిక ఒత్తిడి, ఆందోళన దుర్భరమైనవి. నిరుడు హెచ్1ఎన్1 వ్యాధి దేశీయంగా 1218 మందిని, 2018లో టీబీ నాలుగు లక్షల 40వేల మందిని బలిగొన్నాయి. 2015 లగాయతు హెచ్1ఎన్1 కేసులు అత్యధికంగా నమోదవుతున్న మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, దిల్లీ, తమిళనాడు రాష్ట్రాల్లోనే ఇప్పుడు కొవిడ్ ప్రబలంగా విరుచుకుపడుతోందని విశ్లేషణలు చాటుతున్నాయి. ఈ పరిస్థితుల్లో మాయావి కొవిడ్ ఆనుపానాల్ని విస్తృత పరీక్షల ద్వారా కనిపెట్టి, దాని పనిపట్టడం ఎంత ముఖ్యమో, విషజ్వరాల విజృంభణ మరో సంక్షోభం సృష్టించకుండా కాచుకోవడం అంతే ప్రధానం. కరోనా నుంచి రక్షణ కవచాలుగా అక్కరకొస్తున్న పారిశుద్ధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, భౌతిక దూరం వంటి వాటిని కచ్చితంగా పాటించడం ద్వారానే మాయదారి రోగాల ముట్టడి నుంచి బయటపడగలం!

# మహిళల రిలే నిరాహారదీక్ష

**(విన్యూస్, బంటుమిల్లి) :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు బంటుమిల్లిలో తెలుగు మహిళల రిలే నిరాహారదీక్ష జరిగింది. ఎన్నికల హామీ ప్రకారం మద్యం అమ్మకాలు నిలిపివేయాలని, లాక్ డౌన్ పాటించాలని కోరుతూ గురువారం తెలుగు మహిళల నిరాహారదీక్షలో బంటుమిల్లి జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు దాసరి కరుణజ్యోతి, మాజీ జెడ్పీ కో ఆప్షన్ సభ్యురాలు షేక్ రహమున్నిసా బంటుమిల్లి మండల మహిళాధ్యక్షురాలు నారగం శ్రీదేవి ,కార్యదర్శి ఎండీ. జరీనా,మాజీ పంచాయతీ సభ్యురాలు కాగిత మంగమ్మ తదితరులు



పాల్గొన్నారు. ఈదీక్ష కార్యక్రమాన్ని పెడన నియోజకవర్గ పార్టీఇంఛార్జి కాగిత కృష్ణప్రసాద్, రాష్ట్ర బి .సి.కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బొల్లా వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు కూనపరెడ్డి వీరబాబు, కార్యదర్శి బొర్రా కాశీ, పాలడుగుల వెంకటేశ్వరరావు,అంగర మోహనరావు, అంగర రంగనాథ్, ఎండీ.నజీర్,భూపతి రమేష్, బొర్రా సూరిబాబు, చిలిముంత నాగేశ్వరరావు, ఈడే ధర్మారావు,బొర్రా కన్నబాబు తదితరులు సందర్శించి మద్దతు తెలిపి మధ్యపాన నిషేధాన్ని అమలు చేయాలని కోరారు.

# జిల్లా స్పెషల్ ఎన్ఫోర్‌మెంట్ బ్యూరో అధికారిగా బాధ్యతల స్వీకరించిన వకుల్ జిందల్

**(విన్యూస్, మచిలీపట్నం) :** రాష్ట్రంలో కరోనా వైరస్ ప్రభావంతో అన్ని రాష్ట్రాలలో,జిల్లాలలో లాక్ డౌన్ అమలు పరిచేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాలో అక్రమ ఇసుక, మద్యం రవాణా, నాటుసారా వంటివి కట్టడి చేసేందుకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు అడిషనల్ యస్పీ స్థాయి అధికారులను రాష్ట్ర ప్రభుత్వం నియమించడం జరిగింది. ఈక్రమంలో కృష్ణాజిల్లాకు 2016 ఐ.పి.యస్., బ్యాచ్‌కు చెందిన వకుల్ జిందల్‌ను నియమిస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈమేరకు వకుల్ జిందల్ జిల్లా యస్పీ రవీంద్రనాధ్ బాబు ని కలసి ధన్యవాదాలు తెలిపి, అనంతరం జిల్లా స్పెషల్ ఎన్ఫోర్‌మెంట్ బ్యూరో అసిస్టెంట్ యస్పీగా వకుల్ జిందల్ బాధ్యతలు చేపట్టారు. వకుల్ జిందల్ తన మొదటి పోస్టింగ్ హైదరాబాద్ గ్రేహౌండ్స్‌లో 9 నెలలు, అనంతరం విశాఖపట్నం రంపచోడవంలో 10 నెలల కాలంపాటు ఎయస్పీగా బాధ్యతలు చేపట్టి బదిలీపై జిల్లాకు రావడం జరిగింది.

# సమిష్టి కృషితోనే మంచి ఫలితాలు సాధ్యం



**(విన్యూన్, మచిలీవట్నం) :** జిల్లా పోలీసు కార్యాలయంలో పనిచేసే సిబ్బందియొక్క యోగక్షేమాలను, పనితీరును, విధినిర్వహణలో ఎదురయ్యే సమస్యలను తెలుసుకునేందుకు పోలీసు కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా యస్పీ రవీంద్రనాధ్ బాబు, ఎయస్పీ సత్తిబాబు, ఎఆర్ ఎయస్పీ సత్యనారాయణతో కలసి సమావేశం నిర్వహించారు. సిబ్బందిని ఉద్దేశించి యస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన విధులను సక్రమంగా, పూర్తి నిబద్దతతో నిర్వహించి కష్ణాజిల్లా పోలీసు కార్యాలయాన్ని పనితీరులో రాష్ట్రంలోనే ప్రధమస్థానంలో వుంచాలని, అందుకోసం అందరూ సమిష్టికృషి చేయాలని తెలిపారు. జిల్లా పోలీసు శాఖలో పనిచేసే అన్ని విభాగాల సిబ్బంది రికార్డుల నిర్వహణ, జీతభత్యాలు, సర్వీసు రిజిస్టర్‌లు, పదోన్నతులు, పదవీవిరమణ అనంతరం సంక్రమించే ప్రయోజనాలు తధితర రికార్డులన్నీ సరైన కాలవ్యవధిలోనే పూర్తిచేసి పెండింగ్ వర్స్ లేకుండా చూడాలన్నారు. మీకు కేటాయించిన సమసయంలోపు మీవిధినిర్వహణ సక్రమంగా వుండాలని, అత్యవసర సమయంలో అధికారులకు సహకరించి కేటాయించిన పనిని పూర్తిచేయాలన్నారు. కలిసి కట్టుగా, టీంవర్కుగా పనిచేసినప్పుడే పోలీసు వ్యవస్థ ముందుకు సాగుతుందని తెలిపారు. మంచి ప్రతిభకనపరిస్తే ప్రోత్సాహకాలందిస్తామని, అలాకాక అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. అనంతరం కేటాయించిన పనిని సకాలంలో పూర్తి చేసి ఉన్నతాధికారులకు ఎల్లవేళలా అందుబాటులో వుంటూ, మంచి పనితీరును కనపర్చిన కార్యాలయ సిబ్బంది రమణ ఎ-1, ప్రసాద్ బి-4, సుబ్బారావు ఎ-5, తేజశ్వీని జి-2 లకు యస్పీ నగదు రివార్డులను అందించారు. ప్రతినెల కూడా ఇదేవిధంగా చక్కని పనితీరును కనపర్చిన వారికి నగదు ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు.

# నిత్యావసర సరుకులు పంపిణీ



**(విన్యూన్, మచిలీవట్నం) :** బందరు మండలం కొత్తపూడి గ్రామంలో ఉన్న ఎమ్మెస్సార్ చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో గురువారం దాని యజమాని మొగిలి శెట్టి సుబ్రహ్మణ్యేశ్వరరావు, వారి సతీమణి శారద కలసి కరోనాలాక్డౌన్ సందర్భంగా కొత్తపూడి గ్రామం లోని రైతు కుటుంబాలకు , హరిజనవాడలోని కుటుంబాలకు కలిపి మొత్తం 250 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెస్సార్ మాట్లాడుతూ లాక్ డౌన్ వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారిని కొంతవరకైనా ఆదుకోవాలనే ఉద్దేశ్యంతోఈ కుటుంబాలను ఆదుకోవడం జరిగిందన్నారు. నిత్యావసరాలు స్వీకరించిన కుటుంబాల వారు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# మచిలీపట్నంలో చోరీ



**(విన్యూన్, మచిలీవట్నం) :** బుచ్చుపేటలోని ఒక ఇంట్లో అర్ధరాత్రి దొంగతనం జరిగింది. బీరువా పగులగొట్టి బీరువాలో ఉన్న నాలుగు గాజులు ఒక చేయను . ఒక వెండి గ్లాసు దొంగిలించారు. కేసు నమోదు చేసుకున్న మచిలీపట్నం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# 55 మంది దివ్యాంగులకు నిత్యవసర సరుకులు పంపిణీ



**(విన్యూన్, మచిలీవట్నం) :** వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో గురువారం కృష్ణా యూనివర్సిటీ దినసరి వేతన ఉద్యోగుల సంఘం సహకారంతో కరోన వైరస్ కారణంగా లాక్ డౌన్ వలన ఇబ్బందులు పడుతున్న మచిలీపట్నంలోని 55 మంది దివ్యాంగులకు నిత్యవసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణా యూనివర్శిటి దినసరి వేతన ఉద్యోగుల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు మరియు ఎన్ పి ఆర్ డి సంఘ నాయకులు ఎన్.ఎస్. నారాయణ, వి. హేమలత, గోపీకృష్ణ, లక్ష్మణ్ గౌడ్, నాగబాబు, జమలయ్య, కామేశ్వర రావు, వెంకాయమ్మ, షరఫూన్ మరియు సభ్యులు పాల్గొన్నారు.

# డయల్-100 సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలి: జిల్లా ఎస్‌పి



**(విన్యూన్, మచిలీవట్నం) :** ఎస్‌పి రవీంద్రనాథ్ బాబు, ఏఎస్‌పి సత్తిబాబుతో కలసి పోలీస్ కంట్రోల్ రూంను సందర్శించారు. కంట్రోల్ రూమ్ సిబ్బంది ఏ విధంగా విధులు నిర్వహిస్తున్నారు,డయల్-100 సేవలు , ప్రజలు అత్యవసర సమయంలో వినియోగించుకునే ఈ పాస్ విధానం ఏ విధంగా పనిచేస్తున్నదీ అనే విషయాలు పిసిఆర్ సిఐ అంకబాబుని అడిగి తెలుసుకున్నారు.

# మచిలీపట్నంలో డిమాండ్స్ డే




**(విన్యూస్, మచిలీపట్నం) :** మే 14న సీఐటీయూ దేశవ్యాప్త, రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాలు పిలుపుమేరకు వివిధ రంగాల సంఘాల, యూనియన్ ఆధ్వర్యంలో మచిలీపట్నంలో డిమాండ్స్ డే (నిరసన )కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తూర్పు కృష్ణా జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవి పాల్గొని మాట్లాడుతూ కరోనా లాక్ డౌన్ సందర్భంగా భవన, ఆటో ప్రైవేటు ట్రాన్స్‌పోర్టు హమాలి, అసంఘటిత కార్మికులకు ఉపాధి కోల్పోయిన పరిస్థితి ఏర్పడింది ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కోల్పోయిన రంగాలకు ప్రతి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం, మరియు 17 రకాల నిత్యావసర సరుకులు అందించాలని ఆయన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు పట్టణ కార్యదర్శి బూర. సుబ్రహ్మణ్యం మున్సిపల్ కార్మికుల నిరసన కార్యక్రమంలో మాట్లాడుతూ కరోనా సందర్భంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పట్టణాన్ని సుందరీకరణ చేసిన పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక అలవెన్సు గా నెలకి 25 వేల రూపాయలు అందించాలని, మున్సిపల్ కార్మికులను సచివాలయానికి బదలాయించారు రాదని, మున్సిపల్ కార్మికులు అందరికీ ప్రభుత్వ వైద్య పరీక్షలు నిర్వహించాలని కరోనా డ్యూటీలో ఉన్న కార్మికులకు పీవీ కిట్లఅందించాలని కోరారు.

# మెరుపు దాడులు



**(విన్యూస్, మచిలీపట్నం) :** బందరు పట్నంలో పెయింటర్స్ కాలనీ, ముస్తఫా ఖాన్ పేట ఈడేపల్లి, పలు 30. వ్యాపార సంస్థలపై వెయిట్స్ అండ్ మెజర్మెంట్స్ అధికారులమెరుపు దాడులు చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల పట్టిక ప్రకారమే ప్రజలకు వస్తువులు విక్రయించాలన్నారు. అధిక ధరలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. షాపులలో వస్తువు యొక్క ధరలను క్షుణ్ణంగా పరిశీలించారు. సిగరెట్లు, కూల్ డ్రింక్స్ పై రేట్లు అధికారులు వ్యత్యాసం కనుగొన్నారు. 5 దుకాణం పై కేసులు నమోదు చేసి, పదివేల రూపాయలు జరిమానా విధించారు. ఈ దాడుల్లో లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ వి. ప్రకాశరావు రావు సిబ్బంది పాల్గొన్నారు.

# ముద్దాయి పాలన రాష్టానికి ముప్పుగా మారింది: ఎమ్ఎల్‌సి

## మూడు విధ్వంసాలు ఆరు అరాచకాలు గా ఏడాది పాలన సాగింది



**(విన్యూన్, మచిలీవట్నం) :** తెలుగుదేశం పార్టీ కృష్ణ జిల్లా అధ్యక్షులు, ఎమ్ఎల్‌సి బచ్చుల అర్జునుడు గురువారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ముద్దాయి ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం ఏ విధంగా నష్టపోతుందో ఏపీని చూసి దేశ ప్రజలందరూ తెలుసుకున్నారన్నారు. 11 కేసుల్లో ఏ1 ముద్దాయిగా ఉన్న వ్యక్తి మన రాష్టానికి ముఖ్యమంత్రి కావడం దురదృష్టకరం అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ట మంటగలిపి 12 నెలల పాలనలో నే రాష్టాన్ని 10 ఏళ్ళు వెనక్కి నెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్ ది అన్నారు.

మూడు విధ్వంసాలు ఆరు అరాచకాలు గా ఏడాది పాలన సాగింది అన్నారు. జగన్ లో నేరస్తునికి ఉండాల్సిన లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి కానీ నాయకునికి ఉండాల్సిన ఒక్క లక్షణం కూడా జగన్ లో లేదు అన్నారు. జగన్ తీసుకుంటు న్న నిర్ణయాలు రాష్ట్ర నికి ముప్పు గా మరాయి అన్నారు. ఏడాదిలోనే వ్యవస్తలన్నింటిని నాశనం చేశారు అని విమర్శించారు. ఇచ్చిన ఒక్క హామీని అమలు చేయలేదు అని, నవరత్నాలు పేరు తో నవ మోసాలకు పాల్పడ్డారు అన్నారు. రాజధాని అమరావతిని 3 ముక్కలు చేసి రాష్టాన్ని రాజధాని లేని అనాథను చేసారు అని దుయ్యబట్టారు. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీ న్లు రద్దు చేసి పేద మహిళల పుస్తెలు తెంపే మద్యం దుకాణాలు తెరిచారు. కరోనా ప్రభావం లో మద్యం దుకాణాలు తెరచి ప్రజల ప్రాణాలతో చెలగాటం అడుతున్నారు. మద్యం ధరలు పెంచి వారి రక్తం పిండుతున్నారు. బడుల్లో పిల్లలలుకు పాఠాలు చెప్పే టీచర్లకు వీధుల్లో మందు బాబులను కంట్రోల్ చేసే పరిస్థితి తెచ్చారు అన్నారు.

ఈ రోజున దేశం మొత్తం కరోన మహమ్మారి విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రజలంతా కూలి పనులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే మన రాష్ట్ర ప్రభుత్వం వారు మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు విద్యుత్ ఛార్జీలను అమాంతం పెంచేసి ప్రజల నడ్డి విరుస్తోంది. కరోనాని చూసి ప్రజలు ఎలా భయపడుతున్నారో జగన్ జే టాక్స్ ని చూసి పారిశ్రామిక వేత్తలు భయపడు తున్నారు అన్నారు. భవిష్యత్ లో దొంగలు పాలకులు అవుతారని బ్రహ్మం గారు చెప్తే ఎవరి గురించో అనుకున్నాం, కానీ ఆయన చెప్పింది వైసీపీ నేతల గురించేనని ఇప్పుడు ప్రజలకు అర్ధమైంది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కృష్ణ జిల్లా కార్యదర్శి పి.వి.ఫణి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# 47వ రోజుకు చేరిన మానవత సంస్థ సేవలు




**(విన్యూస్, కలిదిండి) :** మానవత సంస్థ సేవలు కలిదిండిలో గురువారం నాటికి 47 వరోజుకి చేరాయి. ఆర్థిక సహాయం చేసిన దాత కోరుకొల్లు వాస్తవ్యులు వలవల రాజా రమేష్ వీరికి మానవత సంస్థ తరపున ధన్యవాదములు తెలిపారు. కరోనా లాక్ డౌన్ సందర్బంగా కలిదిండి, కోరుకొల్లు గ్రామాల చెక్ పోస్టు, ఆసుపత్రులు, సెంటర్లో నిరంతరం సేవలు చేస్తున్న పోలీస్, వైద్య సిబ్బందికి, పారిశుధ్య కార్మికులకు, వాలంటీర్ లకి మజ్జిగ, చక్కర కేళి పండ్లు ని అందజేశారు. ఈ కార్యక్రమం లో సంస్థ సభ్యులు చైర్మన్ పెటేటి వివేకానంద, అవేర్నెస్ పర్సన్ ప్రత్తి శ్రీనివాసరావు , మారుబోయిన రత్నారావు, చిట్టూరి బాలకృష్ణ పాల్గొన్నారు.

## బయట నుండి వచ్చే వారు 14 రోజులు సౌలభ్య కేంద్రాలలో

**(విన్యూస్, మాచర్ల) :** ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల నుండి స్వగ్రామాలకు వచ్చే వారికి వారి, వారి గ్రామాలలోనే సౌలభ్య కేంద్రాలను ఏర్పాటు చేసి, వాటిలో 14రోజుల పాటు క్వారంటైన్ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తహశీల్దార్ చినవెంకయ్య తెలిపారు. గురువారం జిల్లా జాయంట్ కలెక్టరుతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఇటువంటి సమస్యలన్ని చర్చకు వచ్చినట్లు తెలిపారు. ఇతర ప్రాంతాల నుండి వారి గ్రామాలకు వచ్చిన వారు గ్రామంలోని వారి బంధువల ఇళ్ళ దగ్గరలోని సౌలభ్య కేంద్రంలో ఉంటారని వారికి కావలసిన



సౌకర్యాలు బంధువులు ఏర్పాటు చేసుకోవచ్చునని తెలిపారు. హైవే రోడ్లపై ప్రతి 50 కిలోమీటర్లుకు ఒక హోటల్ ఏర్పాటుకు అవకాశం ఇవ్వమని తెలిపినట్లు తెలిపారు. అయితే ఇక్కడ పార్శిల్ సౌకర్యం మాత్రమే ఉంటుందన్నారు. 16వ తేది నుండి పాత నిబంధనల ప్రకారం రేషన్ పంపిణి చేయాలన్నారు. మాచర్ల పట్టణంలోని బీహార్, మధ్యప్రదేశ్, వెస్టు బెంగాల్ వారిని పంపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వలస కూలీలు నడిచే బయలుదేరితే కోవిడ్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మున్సిపల్ కమీషనర్ గిరికుమార్, ఎం.పి.డి.ఓ సురేష్‌విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి పాజిటివ్ కేసులు నమోదు కాకపోతే జూన్ 5వ తేది నాటికి పట్టణమంతా గ్రీన్‌జోన్

**(విన్యూన్, మచిలీపట్నం) :** భూసేకరణ, సేకరించిన భూముల లే అవుట్లు ప్రక్రియ పూర్తి చేయాలని పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీకి సిద్ధం చేయాలని జిల్లా కలక్టర్ ఎఎండి ఇంతియాజ్ ఆదేశించారు. గురువారం జిల్లా కలక్టర్ బందరు రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం సందర్శించి ఇళ్ల స్థలాల కోసం



భూ సేకరణ ప్రక్రియ, లే అవుట్లు ఎంత వరకు వచ్చాయని ఆరా తీశారు. బందరు డివిజన్‌లో సుమారు 43 వేల మంది లబ్దిదారుల ఇళ్ల స్థలాల కోసం 900 ఎకరాలు అవసరం కాగా దీనిలో 450 ఎకరాలు ప్రభుత్వ భూమి అందుబాటులో ఉండగా మరో 450 ఎకరాలు ప్రయివేటు భూమి సేకరించవలసి ఉండగా ఇప్పటి వరకు 330 ఎకరాలు సేకరించగా ఇంకా 120 ఎకరాలు భూమి సేకరణ చేయాల్సి ఉందని 15 రోజుల్లో పూర్తి చేస్తామని బందరు ఆర్ డివో ఎన్ఎస్‌కె. ఖాజావలి జిల్లా కలక్టర్ కు నివేదిక సమర్పించారు. కోవిడ్ –19 నివారణ చర్యల్లో భాగంగా పట్టణంలో రెడ్‌జోన్ల పరిస్థితి కలక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చిలకలపూడి ఈ నెల 12న రెడ్‌జోన్ నుండి ఆరంజ్ జోన్‌లోనికి రాగా ఈ నెల 18 తేది నాటికి గ్రీన్‌జోన్‌లోకి వస్తుందని ఆర్ డివో వివరించారు. సుకర్లాబాద రెడ్‌జోన్ ఈ నెల 24 నాటికి గ్రీన్ జోన్‌కు మరియు గాంధీనగర్ జూన్ 5వ తేది నాటికి గ్రీన్‌జోన్‌లోకి వస్తుందని వివరించారు. అయితే అప్పటి వరకు పట్టణంలో కరోనా పాజిటివ్ కేసులు ఏమి నమోదు కాకుండా ఉంటే జూన్ 5వ తేది నాటికి పట్టణమంతా గ్రీన్‌జోన్‌లోనికి వస్తుందని ఆర్ డివో కలక్టర్ కు వివరించారు. డివిజన్‌లో వలసకూలీల పరిస్థితులపై జిల్లా కలక్టర్ అడిగి తెలుసుకున్నారు. బందరు డివిజన్‌లో వివిధ రాష్ట్రాల నుండి ఉపాధి నిమిత్తం వచ్చిన 1600 మంది వలసకూలీలలో ఇప్పటి వరకు మహారాష్ట్ర, రాజస్థాన్, జార?ండ్, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన 600 మంది వలస కూలీలను వారి వారి రాష్ట్రాలకు పంపడం జరిగిందని, ఇంకా ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బిహార్ , మధ్యప్రదేశ్, ఛతీస్‌ఘాట్ , ఢిల్లీ రాష్ట్రాలకు చెందిన సుమారు 1000 మందిని వారి వారి రాష్ట్రాలకు త్వరలో పంపుటకు చర్యలు తీసుకుంటామని ఆర్ డివో కలక్టరుకు వివరించారు.

## జామ,కూరగాయల రైతులను ఆదుకోవాలి. రైతుసంఘం ఆధ్వర్యంలో రైతులు ధర్నా

**(విన్యూన్, ఏలూరు రూరల్ (చొదిమెళ్ళ)) :** జామ,కూరగాయల రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండలంలోని చొదిమెళ్ళలో గురువారం రైతుసంఘం ఆధ్వర్యంలో జామ,




కూరగాయల రైతులు ధర్నా నిర్వహించారు. రైతుల పంటలకు కనీస ధరలు కల్పించాలంటూ నినాదాలు చేశారు. ఈసందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కరోనా విపత్తు లాక్ డౌన్ వలన జామ కాయలను రైతుల నుండి కొనుగోలు చేయడం లేదన్నారు.చెట్లకు పండి రాలిపోయి జామ కాయలు కుళ్ళిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జామ సాగుకు ఎకరాకు కౌలుతో కలుపుకుని రూ.లక్షా50వేలకు పైగా పెట్టుబడి పెట్టారన్నారు. వినియోగదారులకు మాత్రం అధిక రేట్లకు అమ్ముతున్నారన్నారు.రైతుకు మాత్రం ధర రావడం లేదన్నారు.బెండ,ఆనబ, దోస వంటి కూరగాయలకు మార్కెట్లో ధర రాక రైతులకు కూలీ ఖర్చులు కూడా రావడం లేదన్నారు.రైతులకు అన్ని రకాలుగా మార్కెట్ సౌకర్యం కల్పిస్తున్నామని ప్రచారం చేస్తోందని ఆచరణలో అమలు అంతంత మాత్రమేనని విమర్శించారు.రైతుల పంటలు మార్కెటింగ్ వ్యాపారుల ఇష్టారాజ్యంగా ఉందని అన్నారు.పంటలు అమ్ముడుపోక నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రైతుల పంటలకు కనీస ధరలు కల్పించాలని కోరారు.రైతుల రుణాలను మాఫీ చేయాలని కోరారు ఈకార్యక్రమంలో బండి రత్తయ్య, మధ్యాహ్నపు రామకృష్ణ, తలారి ఆంజనేయులు, పసుపులేటి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది

### కరోనా విపత్తు భయంకరమైనది
### జనాలెవరికీ ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం

**(విన్యూన్, మైలవరం) :** ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజిని తిమ్మాపురంలో 1200 కుటుంబాలకు వసంత స్పిన్నింగ్ మిల్స్ ఆధ్వర్యంలో బియ్యం, కూరగాయలు, నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఆపద సమయంలో ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని మైలవరం ఎమ్మెల్యే వసంత



కృష్ణప్రసాద్ తెలిపారు. యడ్లపాడు మండలం తిమ్మాపురంలో ఉన్న వసంత స్పిన్నింగ్ మిల్స్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 1200 కుటుంబాలకు గురువారం బియ్యం, నిత్యావసరాలు, కూరగాయలు, కోడిగుడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి చిలకలూరిపేట శాసనసభ్యురాలు విడదల రజిని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో తమ ఫ్యాక్టరీ ఉందని, అందరి సహకారంతో సజావుగా వ్యాపారాలు కొనసాగించగలుగుతున్నామని తెలిపారు. చిలకలూరిపేట శాసనసభ్యురాలు విడదల రజిని మాట్లాడుతూ కరోనా విపత్తు చాలా భయంకరమైనదని తెలిపారు. ప్రజలు పస్తులుండాల్సిన దుర్భర పరిస్థితులు కొన్ని చోట్ల ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి సమయంలో జనాలెవరికీ ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంటుందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలంతా నిబంధనలకు లోబడి, ఆంక్షలు పాటిస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని చెప్పారు. తిమ్మాపురంలో పేద కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ చేస్తున్నందుకు ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభించిన వైయస్ మనోహర్ రెడ్డి

**(విన్యూస్, పులివెందుల):** పులివెందుల మునిసిపాలిటీ పరిధిలోని 5 వ వార్డ్ లో మినరల్ వాటర్ ప్లాంట్ ను వైకాపా నేత మనోహర్ రెడ్డి ,వైఎస్ అభిషేక్ రెడ్డి గురువారం ప్రారంభించారు. వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ సందర్భంగా వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఐదవ వార్డు ప్రజలకు వాటర్ ప్లాంట్ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు వల్ల ఎంతో ఉపయోగకరమని నీటిని వృధా చేయకుండా పొదుపుగా ఉపయోగించుకోవాలి అన్నారు . కార్యక్రమం లో మునిసిపల్ చైర్మెన్ అభ్యర్థి వరప్రసాద్,మార్కెట్ యార్డ్ చైర్మెన్ చిన్నప్ప ,బూత్ కమిటీ మేనేజర్ హాల్ గంగాధర్ రెడ్డి , కోడి రమణా, రవిశంకర్,కౌన్సిలర్ అభ్యర్థులు ఖాదర్,కిషోర్, డానియల్, రంగనాయకులు, వెంకట్ నాథ్ రెడ్డి, దేని వైఎస్సార్సీపీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ

**(విన్యూన్, కోడూరు) :** కృష్ణాజిల్లా కోడూరు మండలం కోడూరు గ్రామంలో సామాజికవేత్త కొండవీటి రామకృష్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న మహా అన్నదాన కార్యక్రమం లో భాగంగా గురువారం కోడూరు మండల కిరాణా వర్తక సంఘం సభ్యుల ఆర్థిక



సౌజన్యంతో 200 మంది నిరుపేదలకు చక్కటి ఆహారాన్ని అందించారు. కోడూరు వాసవి క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు బూరగడ్డ హరినాద్ బాబు, కోడూరు మండల కిరణం వర్తక సంఘం అధ్యక్షులు మద్దాలి ప్రసాద్, వర్తక సంఘ సభ్యులు బూరగడ్డ రామ్మోహన్ గాంధీ, వాసవి క్లబ్ ఆర్గనైజర్ అన్నం శివ రామకృష్ణ చేతుల మీదగా నిరుపేదలకు ఆహార ప్యాకెట్లు అందించారు. ఈ సందర్భంగా నిరుపేదలు అన్నదాత సుఖీభవ అంటూ వారికి తెలిపారు ఈ కార్యక్రమంలో కొండవీటి రామకృష్ణ పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలలో పెంపుదల లేదు- ఎఎఓ సుబ్బారావు

**(విన్యూన్, మాచర్ల) :** ప్రస్తుతం విద్యుత్ చార్జీలలో ఎటువంటి పెంపుదల లేదని, గతంలో మాదిరిగానే వినియోగం మేరకు బిల్లులు ఇవ్వటం జరిగిందని ఎఎఓ సుబ్బారావు అన్నారు. ఎఎఓ సుబ్బారావు మాట్లాడుతూ వినియోగదారులు కరెంట్ బిల్లులు చూసి అధికంగా



బిల్లులు వచ్చాయని ఆందోళన చెందుతున్నారని వినియోగించిన యూనిట్స్ వరకు పాత విధానంలోనే బిల్లింగ్ చేసినట్లు తెలిపారు. కరోనా వైరస్ వలన గత నెలలో రీడింగ్‌లు తీయలేదని, మార్చి, ఎప్రియల్ నెలలకు చెందిన రెండు నెలల బిల్లులు ఒకే సారి వచ్చాయని వివరించారు. వినియోగించిన యూనిట్స్‌ను రెండు బాగాలుగా చేసి ఎ నెల బిల్లు ఆ నెలకు లెక్కించి ఇవ్వటం జరిగిందన్నారు. గత నెలలో బిల్లు చెల్లించిన వారి మొత్తం తగ్గించటం జరుగుతుందని, దానికి మించి ఆదనంగా వాడు కోన్న మేరకు బిల్లు వస్తుందన్నారు. వీటికి ఎటువంటి ఆపరాధరుసుం కూడ వసూలు చేయటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎఇ రాంబాబు, జలగం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు రూ॥25వేలు బోనస్ చెల్లించాలి- సిఐటియు

**(విన్యూన్, మాచర్ల) :** కోవిడ్–2019 సందర్భంగా ప్రాణాలు పణంగా పెట్టి పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులందరికి రూ25వేలు బోనస్ చెల్లించాలని సిఐటియు మాచర్ల డివిజన్ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఆల్ ఇండియా కమిటీ పిలుపు మేరకు స్థానిక




సిఐటియు కార్యాలయం వద్ద కార్మికుల సమస్యల పరిష్కారంకు గురువారం నిరసన తెలిపారు. లాక్‌డౌన్ 1 నుండి పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు రూ25వేలు, లాక్ డౌన్ కారణంగా పనులు కోల్పోయిన అసంఘిటిత కార్మికులకు నెలకు రూ10వేలు, పరిశ్రమలలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు యాజమాన్యాలు జీతాలు చెల్లించేలా, భవన నిర్మాణ కార్మికులకు రూ10 వేలు భృతి ప్రతి నెల అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఎన్ లక్ష్మయ్య, బండ్ల మహేష్, సురేష్, వినోద్, డివి రమణ తదితరులు పాల్గొన్నారు.

## యువకుని హత్యలో నిందితులు అరెస్ట్

**(విన్యూన్, మచిలీపట్నం) :** యర్రంశెట్టి సాయి చెల్లెలిని వేధిస్తున్నాడని నిందితుడు యాసిన్ ను మందలించడంతో సాయి హత్యకు 10 రోజుల కిందట పథకం పన్ని, రెండు రోజుల క్రితం పార్టీ ఇస్తున్నట్టు సాయి ని నమ్మబలికి నిందితులు



మందులో సైనేడ్ కలిపి సాయితో తాగించి హత్య చేశారు. గతంలో వివాదాల వల్ల ఈ హత్య జరిగినట్టు డిఎస్పీ మహబూబ్ బాషా తెలిపారు. హత్య జరిగిన ప్రదేశం దేవుడి మాన్యం లో శాస్త్రీయ పద్ధతిలో అక్కడ ఉన్న బాటిల్స్ పై వేలిముద్రలు సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపినమని తెలిపారు. మృతుడు సాయి రెల్లి కులానికి సంబంధించిన వ్యక్తి కావటం వల్ల యసి, ఎస్టీ యాక్ట్ కేసులో నమోదుచేసినట్టు తెలిపారు.

ఈ కేసులో నిందితులను చాకచక్యంగా పట్టుకోవటంలో సహాయపడిన ఇంచార్జి సి ఐ వెంకట నారాయణ, యస్ ఐ లు గౌతమ్, యం కె రాజు, సిబ్బంది కి రివార్డు కోసం జిల్లా ఎస్పీ కి తెలిపినట్టు తెలియచేసారు..

## విద్యుత్ చార్జీలపై నిరసన దీక్ష చేపట్టిన తులసిరెడ్డి

**(విన్యూన్, పులివెందుల):** రాష్ట్రంలో పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా గురువారం కాంగ్రెస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ ఎన్ తులసిరెడ్డి కడప జిల్లా వేంపల్లిలోని తన స్వగృహం ప్రాంగణంలో లాక్‌డౌన్ నిబంధనలు పాటిస్తూ నల్ల రిబ్బన్లు పెట్టుకుని ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి



మాట్లాడుతూ కరోనా మహమ్మారి నైపధ్యంలో 50 రోజులు పైబడి లాక్‌డౌన్ మూలంగా పేదలు, కూలీలు, చిరువ్యాపారులు, రైతులు, అన్ని వర్గాల వారు చేతిలో చిల్లి గవ్వ లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. ఈ పరిస్థితుల్లో గోరుచుట్టు పై రోకటి పోటాలో మే నెలలో కరెంటు బిల్లులు అసాధారణ రీతిలో అధికంగా వచ్చాయన్నారు. గతానికంటే 2,3,4,5 రెట్లు ఎక్కువగా వచ్చాయని, బిల్లు పట్టుకుంటే షాక్ కొట్టె విధంగా ఉందన్నారు. ఇందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం, శుక్రవారం నిరసన దీక్షలు చేపడుతున్నట్లు, అందులో భాగంగా తను నిరసన దీక్షలో కూర్చున్నట్టు చెప్పారు. 2020 మార్చి, ఏప్రిల్, మే, జూన్ మాసాల కరెంటు బిల్లులు లాక్‌డౌన్ కారణంగా మాఫీ చేయాలి. 2020 జులై నుండి పాత శ్లాబ్ రేట్ల ప్రకారం బిల్లులు వేయాలి. ప్రభుత్వం ఈ డిమాండ్లు నెరవేర్చకపోతే ప్రజలు వైకాపా పార్టీకి, ప్రభుత్వానికి షాక్ ఇవ్వక తప్పదని, తస్మాత్ జాగ్రత్త అని తులసిరెడ్డి హెచ్చరించారు. ఈ నిరసన దీక్షలో డాక్టర్ టీ.సుబ్రమణ్యం, ఉత్తన్న, సుబ్బరాయుడు, గౌస్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాలు కోరుతూ దీక్షలు

**( విన్యూన్ , పొన్నూరు ) :** అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో పట్టణంలో రెండు సెంట్లు, గ్రా మాల్లో మూడు సెంట్లు చొప్పున ఇవ్వాలని కోరుతూ గురువారం స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద దీక్షలు




జరిపారు.ఈ దీక్షల్లో ఏ ఐ టి యు సి పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు ఆరేటి రామారావు, సిపిఐ నాయకులు సాతులూరి రమేష్, నిమ్మకాయల వెంకటేశ్వర్లు,శ్రీనివాస్, మరియదాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరేటి మాట్లాడుతూ నివేసనా స్థలాల లబ్ధిదారుల జాబితాలో అనర్హులు పేర్లను తొలగించి అర్హులకు న్యాయం చేయాలని కోరారు.

V స్మార్ట్ యాడ్స్

**Insurance**
యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎన్ శ్రీనివాస్. 9246761404 08672-221097

**మస్కిటో డోర్స్&విండోస్**
చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును. సంప్రదించండి: చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్ గొడుగుపేట-మచిలీపట్నం సెల్:9182197822 9121605277

**LOANS**
HOME LOANS BUSINESS LOANS... PLEASE CONTACT: 9399936609

**తక్కువధరకే ప్రకటనలు**
ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూన్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు నంప్ర: 9848667347

**వి స్మార్ట్ యాడ్స్ కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్..**
----------
సంప్రదించండి 9848667347

**LOANS**
BUSINESS LOANS MORTIGAGE LOANS CONTACT : 9491624334

**LOANS**
పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, అగ్రికల్చర్ లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్ అన్ని రకాలలోన్స్ 2 రోజుల్లో ఇప్పించబడును. వడ్డీ 50 పైసలు. 1 లక్ష నుంచి 50లక్షల వరకు ఇవ్వబడును. కావల్సిన వారు సంప్రదించండి: 7095129660

**అమ్మబడును**
మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ఫ్లాట్ అమ్మబడును. కావల్సిన వారు సంప్రదించండి: సెల్: 7032931205 సంప్రదించు వేళలు: ఉదయం11 - 2పిఎం

# కోవిడ్ 19 విపత్తు లో వైయస్ మదన్ మోహన్ రెడ్డి, చిన్నప్ప ల సేవలు వెలకట్టలేనివి-సేవలు డాక్టర్ వైయస్ అభిషేక్ రెడ్డి



**(విన్యూస్, పులివెందుల) :** కోవిడ్ 19 విపత్తు లో... కరోనా వైరస్ వ్యాప్తి నివారణకు లాక్ డౌన్ నేపథ్యంలో... వృత్తిపరంగా విశిష్ట సేవలు అందిస్తూ ప్రవృత్తి పరంగా ఆదాయ మార్గాలు కోల్పోయి అంతంత మాత్రం జీవనాన్ని సాగిస్తున్నటువంటి పులివెందుల ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా కు చేయూత అందించడం తమవంతు బాధ్యత గా... వైకాపా నాయకులు మదన్ మోహన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప నిత్యావసర సరుకులను అందించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర వైద్య విభాగం కార్యదర్శి డాక్టర్ వైయస్ అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ... లాక్ డౌన్ నేపథ్యంలో అన్ని వర్గాలకి, నిరుపేద లకు, సహాయ సహకారాలు అందిస్తున్నటువంటి వైయస్ మదన్ మోహన్ రెడ్డి, చిన్నప్ప ల సేవలను కొనియాడడం జరిగింది... వారు సమకూర్చినటువంటి పెన్ లు, 25 కేజీలు బియ్యం, కూరగాయలు మరియు నిత్యావసర సరుకులను వైయస్ పాల్ రెడ్డి మెమోరియల్ ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర వైద్య విభాగం కార్యదర్శి ప్రధానకార్యదర్శి డాక్టర్ వైయస్ అభిషేక్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప ల చేతులమీదుగా గురువారం 70 మంది పాత్రికేయ బృందాలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ కరోనా నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఇంటికే పరిమితం కాగా తమ వృత్తిలో భాగంగా గడపదాటి సమాచారాన్ని పత్రికా ముఖంగా గాని, మరియు ఛానల్ ద్వారా గాని, సమాజానికి అందించేందుకు విలేకరులు చేస్తున్నటువంటి సేవలు అభినందనీయమని వారి సేవలను గుర్తించి ఈ రకమైనటువంటి సహాయం అందించినటువంటి వైయస్ మదన్ మోహన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప లు ఎంతైనా మంచి మనసు గల వారని, పాత్రికేయులకే కాకుండా సమాజంలోని అట్టడుగు వర్గాల అందరికీ కరోన వైరస్ వ్యాప్తి నివారణకు లాక్ డౌన్ నేపథ్యంలో వైయస్ మదన్ మోహన్ రెడ్డి, చిన్నప్ప లు చేస్తున్నటువంటి సేవలు వెలకట్టలేనివని వ్యాఖ్యానించడం జరిగింది.

అనంతరం పాత్రికేయ బృందాలు వైయస్ అభిషేక్ రెడ్డి కి, చిన్నప్ప ల కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి,మిట్ట మల్లేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ వెంకటసుబ్బయ్య, అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ చెన్నారెడ్డి, కౌన్సిలర్ అభ్యర్థులు నర్సారెడ్డి, ఖాదర్, జగదీష్ రెడ్డి, క్రిష్టియన్ లైన్ డేని, మస్తాన్ వల్లి, మాజీ కౌన్సిలర్ లు కోళ్ల. భాస్కర్, గుద్ల రమణ, రామచంద్ర రెడ్డి, నూరుల్లా, బి సి నాయకులు అంబకపల్లి. నారాయణస్వామి, ఓతురు రసూల్, దంతాల పుల్లయ్య, ప్రకాష్ , పోస్టల్ బాలయ్య, వైకాపా ఆటో ట్రేడ్ యూనియన్ నాయకులు గంగిరెడ్డి, వైకాపా విద్యార్థి విభాగం నాయకులు రామ్ లక్ష్మణ్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు

# విస్తృతంగా కాయగూరలు పంపిణీ



**( విన్యూస్ , పొన్నూరు ) :** కరోనా నేపథ్యంలో లాక్ డౌన్ వల్ల పనులు లేక ఆదాయానికి దూరమైన వర్గాల వారిని ఆదుకునేందుకు ముందుకు వస్తున్న దాతలను పొన్నూరు శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య అభినందించారు. బుధ,గురువారాలు పొన్నూరు పట్టణం,మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా కూరగాయలు పంపిణీ చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని గోళ్లముడిపాడు, కట్టేంపూడి, తాళ్లపాలెం,ఆలూరు గ్రామాలు,పట్టణంలోని డి.వి.సి కాలనీ,16,17,7,23,22 వార్డులలో ఎమ్మెల్యే కీలారి ఇంటింటికి తిరిగి కాయగూరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్. రూత్ రాణి, డాక్టర్ రవీంద్ర నాద్ ఠాగూర్,మార్కెట్ యార్డు చైర్మన్ బోనిగల వేణు ప్రసాద్, వడ్రాణం ప్రసాద రావు,కోటా శ్రీనివాసరావు, బొద్దులూరి రంగారావు, కొల్లేరు శ్రీనివాసరావు, దొంతిబోయిన నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులు కృషి అమోఘం : పూర్వ అధ్యాపకులు



**( విన్యూస్ , పొన్నూరు )** :ఏ దేశమేగినా ఎందు కాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని నిలుపరా నీ జాతి నిండు గౌరవము అన్న చందంగా జడ్పీహెచ్ స్కూల్ పూర్వ పూర్వ విద్యార్థులు నిరుపేదలకు చేస్తున్న సేవలు అమోఘమని పాఠశాల పూర్వ అధ్యాపకులు గోగినేని సతీష్ మాస్టారు అన్నారు. 1992 టెన్త్ క్లాస్ బ్యాచ్
పూర్వ విద్యార్థుల హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్థానిక 21వ వార్డు ముబారక్ నగర్ లో 200 మంది నిరుపేద కుటుంబాలకు నిత్యావస సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పూర్వ అధ్యాపకులు సతీష్ మాస్టారు మాట్లాడుతూ కరోనా లాక్ డౌన్ సందర్భంగా పనులు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేదలను గుర్తించి వారి కనీస అవసరాలు తీరుస్తున్న పూర్వ విద్యార్థుల కృషి హర్షణీయమన్నారు. మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల పూర్వ అధ్యాపకులు షేక్ రహంతుల్లా మాస్టారు మాట్లాడుతూ పుట్టి, పెరిగి, చదివిన ఈ పొన్నూరు గడ్డ మీద ఉన్న మమకారంతో సామాజిక స్పృహతో నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తున్న పూర్వ విద్యార్థులు అభినందనీయులన్నారు. ఈ పూర్వ విద్యార్థులను చూస్తుంటే తాము నేర్పిన విద్యాబుద్ధులు, సంస్కారం వృధా కాలేదని గర్వంగా ఉందన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ద్వారా చేస్తున్న కృషికి స్పందించి కొంత నగదును గోగినేని సతీష్ మాస్టారు, రహంతుల్లా మాస్టారు అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పునరంకిత దినోత్సవం

**(విన్యూస్, పులివెందుల) :** సుదీర్ఘ కాలం ప్రజా సమస్యలపై పోరాడి, ఎన్నో ఆటుపోట్లను తట్టుకొని, సామాన్య ప్రజలతో మమేకమై, చారిత్రాత్మక పాదయాత్ర చేపట్టి ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా, మండుటెండలో రాష్ట్రమంతా పర్యటించి, ప్రజా నాయకుడిగా ఎదిగిన మన పులివెందుల ముద్దుబిడ్డ వైఎస్సార్, 2004 మే 14న అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి, ఐదు సంవత్సరాల పాటు ప్రజాసేవకే పునరంకితం కావడం వల్లనే, మరోసారి కూడా తెలుగు ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారని, దురదృష్టవశాత్తు ఆయన మన మధ్య లేకపోయినా, ఆయన ప్రతిరూపమైన జగనన్న రూపంలో వైయస్సార్ స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు మనందరం ప్రజాసేవకు పునరంకితం కావాలని పట్టణ వైకాపా ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు.

దివంగత నేత వైయస్సార్ ముఖ్యమంత్రి పదవి చేపట్టిన మే 14 పునరంకిత దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి వరప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మనోహర్ రెడ్డి, విశిష్ట అతిథి , వైకాపా డాక్టర్ల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైయస్ అభిషేక్ రెడ్డి తో కలిసి వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళిఅర్పించారు. అనంతరం పునరంకిత దినోత్సవ కేక్ కట్ చేసి కార్యకర్తలకు, దివ్యాంగులకు పంపిణీ చేశారు. తర్వాత మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి వరప్రసాద్ సొంత నిధులతో సమకూర్చిన బియ్యం ,కూరగాయలు నిత్యావసరాలు, కరోనా కష్టకాలంలో ఇబ్బందులు పడుతున్న దివ్యాంగులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ అభివృద్ధి,కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లి, ప్రజాసేవలో పునరంకితమైతే 2024 లో జగనన్న ను మరోసారి సి.యం. గా చేసేందుకు కార్యకర్తలు సైనికుల వలే పనిచేయాలని పేర్కొన్నారు.

# 14 నుంచి గండి వీరాంజనేయ స్వామి క్షేత్రం లో హనుమజ్జయంతి ఉత్సవాలు

**(విన్యూస్, కడప) :** కడపజిల్లా చక్రాయపేట మండలం లోని ఈనెల 14వ తేదీ నుంచి 19వ తేదీ వరకు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండి వీరాంజనేయ స్వామి ఆలయంలో హనుమజ్జయంతి ఉత్సవాలు సాంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో పట్టె%శీ% గురు ప్రసాద్, ప్రధాన అర్చకులు కేసరి లుఒక ప్రకటనలో తెలిపారు.




ఆలయంలో నిర్వహించే ఈ ఉత్సవాలు సాంప్రదాయబద్ధంగా నిర్వహించడం జరుగుతుందని భక్తులకు ప్రవేశం లేదని వారు తెలిపారు. లాక్ డౌన్ నేపథ్యంలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈ కార్యక్రమాలు ఉంటాయన్నారు. 14వ తేదీ సాయంత్రం అంకురార్పణ, రక్షాబంధనం ,వాస్తు హెూమం, పుణ్యాహవాచనం, కార్యక్రమం జరుప బడును. 15వ తేదీన హనుమాన్ జయంతిని పురస్కరించుకొని స్వామి వారికి విశేష పూజలు నిర్వహిస్తారు.

# నీటి విడుదల వాస్తవం

## అక్రమంగా నీటిని తరలించిన అధికారులపై చర్యలు....సి.ఈ.శ్రీనివాసులు రెడ్డి.

**(విన్యూస్, అనంతసాగరం) :** జిల్లా వరప్రసాదిని అయిన సోమశిల జలాశయం నుండి అక్రమ నీటిని తరలించింది వాస్తవమేనని చీఫ్ ఇంజనీరింగ్ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. మండలం లోని సోమశిల జలాశయాన్నీ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్రమంగా నీటిని విడుదల చేసిన విషయం వాస్తవమేనని ఆయన అన్నారు. అక్రమంగా నీటిని తరలించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అనంతరం ప్రాజెక్టు పరిధిలోని ఇండ్ల స్థలాల కొరకు భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా వై. యస్.ఆర్.నాయకులు ఎద్దల



శ్రీనివాసులు రెడ్డి,గుండుబోయిన వెంకటరమణ మాట్లాడుతూ ఉత్తర కాలువ పరిధిలోని నీటిని పుష్కలంగా అందేలా చర్యలు తీసుకోవాలని సి.ఈ శ్రీనివాసులు రెడ్డి ని కోరారు.ప్రాజెక్టు అధికారులు సక్రమంగా విధులు నిర్వర్తించలేదని అధికారులు విధులలో సక్రమంగా నిర్వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈయన వెంట యస్.ఈ పి.రవింద్ర రెడ్డి, డి. ఈ సుబ్రహ్మణ్యేశ్వరరావు,జె.ఈ కృష్ణయ్య, పవర్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు రెడ్డి , సర్వేయర్ సురేష్ ,రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పాలు ధర కరెంట్ చార్జీలు పెంచి పేదవాడి పై స్వారి చేస్తున్న ప్రభుత్వం :దూది బ్రహ్మయ్య

**( విన్యూస్ విజయవాడ) :** కరోనాతో ఉపాధి కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందుల పడుతున్న సామన్యుడి పై పాలు,కరెంట్ చార్జీలు పెంచి స్వారి చేస్తున్నారని 43 వ డివిజన్ కార్పోరేటర్ అభ్యర్థి దూది బ్రహ్మయ్య విమర్శించారు. 43 వటిడిపి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పాలు, కరెంట్ ధరలు పెంచడం మరియు మద్యం షాపులను తెరవడానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమంలో టిడిపి డివిజన్ అధ్యక్షుడు దూది బ్రహ్మయ్య మాట్లాడుతూ కారోనా వైరస్ విజృంభిస్తున్న లాక్ డౌన్ టైం లో పేద, మధ్యతరగతి కుటుంబాలు పనులు లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో పాలపై లీటరుకు నాలుగు రూపాయలు పెంచడం మరింత భారంగా ఉందని అంతేకాక కరెంట్ చార్జీలు రెండు నెలల రీడింగ్ ఒకే స్లాబ్ సిస్టం లో ధరలు పెంచడం శోచనీయం .ఈ విధంగా కరోనా వైరస్ మరింత విజృంభించే మద్యం అమ్మకాలకు అనుమతి ఇవ్వడం ప్రజాధనాన్ని కొల్లగొట్టడమే తప్ప ప్రజల ఆరోగ్యానికి భరోసా లేదని అన్నారు తక్షణమే ప్రజావ్యతిరేక విధానాలను మానుకొని పేద ప్రజలకు, అసంఘటిత కార్మికులకు తక్షణమే పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కొండ ,పూజల శ్రీనివాస్ , కోటేశ్వరరావు నాగరాజ్ ,ఎల్ఐసి రామకృష్ణ, సిహెచ్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# స్కూటర్ ను ఢీకొట్టిన కారు ఇద్దరికి గాయాలు

**(విన్యూస్, నెల్లూరు) :** .ఏఎస్ పేట మండలం కావలి యడవల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులు ముగించుకుని టీవీఎస్ స్కూటర్ పై ఇంటికి బయలుదేరిన ఆంజనేయులు రమాప్రభ దంపతులుకు సంగం కలిగిరి ఆర్ అండ్ బి రోడ్డుపై కావలి ఎడవల్లి కూడలి వద్ద వేగంగా వస్తున్న కారు స్కూటర్ ను ఢీ కొట్టడంతో స్కూటర్పై ఉన్న భార్యాభర్తలు కింద పడగా భర్త ఆంజనేయులు తలకు బలమైన గాయమైంది భార్య రమాప్రభకు కాలు విరగడంతో తీవ్ర గాయాలపాలైన వారిద్దరినీ స్థానికులు గుర్తించి వాళ్ల బంధువులకు సమాచారం ఇవ్వడంతో వారిని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు అనంతరం అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం అభిరామ్ ప్రైవేటు వైద్యశాలకు తరలించినట్లు సమాచారం

# మడ అడవులను రక్షించాలని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ధర్నా



**(విన్యూస్, ఏలూరు) :** మడ అడవులను రక్షించాలని డిమాండ్ చేస్తూ గురువారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏలూరులో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎన్ రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం మడ అడవులను నరికి వస్తుందని, ఇలా చేస్తే ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలకు తీవ్ర ముప్పు వాటిల్లుతుందన్నారు. కాకినాడలోని మడ అడవులను నరికివేసి ఇళ్ల స్థలాలకు ఇస్తున్నారని, ఇలా జరిగితే అక్కడ ప్రజలు తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తుఫాన్లు, సునామి వచ్చిన సమయంలో మడ అడవులు ఆ ప్రాంతానికి రక్షణగా ఉంటున్నాయన్నారు. మడ అడవుల నరికివేత నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవి సుధాకర్, నాయకులు కాకర్ల రాజేంద్రప్రసాద్, విజిఎంవిఆర్ కృష్ణారావు ఇతరులు పాల్గొన్నారు.

# అపన్నులకు అభయ హస్తం.. ...

## పేదలకు 3000 కోడిగుడ్లు పంపిణీ చేసిన విశ్రాంత గురువులు.



**(విన్యూన్, మద్రిపాడు):** లాక్ డౌన్ నేపథ్యంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న చుంచులూరు ఎస్సీ కాలనీలోని నూటా ఇరవై ఐదు కుటుంబాలకు గ్రామానికి చెందిన విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి జొన్నా సత్యనారాయణ,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కలిశెట్టి వెంకట రమణయ్యలు సంయుక్తంగా కుటుంబానికి రెండు డజన్ల చొప్పున మూడు వేలు కోడిగుడ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా వైరస్ కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోయి త్వరలోనే సాధారణ పరిస్థితులు నెలకొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కలిశెట్టి రాజేంద్ర కుమార్,జొన్నా రాగదీప్,గ్రామ వాలంటీర్లు బోటిక శ్రీనివాసులు,కత్తి రాధాకృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరుజిల్లాపై కోయంబేడు కరోనా పంజా - తాజాగా 15 కేసుల నమోదు




**(విన్యూన్, నెల్లూరు) :** నెల్లూరుజిల్లాలో కరోనా వ్యాప్తి నద్దుమణుగుతుందని అనుకుంటున్న తరుణంలో కోయంబేడు మార్కెట్ మరో సారి జిల్లాపై కరోనా పంజా విసిరింది. రెండు మూడు రోజులకొకసారి ఒకటీ రెండు కేసులు నమోదవుతున్న తరుణంలో కోయంబేడు మార్కెట్ ప్రభావంతో ఏకంగా ఒకే రోజు 15 కేసులు నమోదయ్యాయి. గడచిన 24గంటల్లో జిల్లాకు సంభందించి నిర్వహించిన పరీక్షల్లో 15 మంది కరోనా బారిన పడినట్లు అధికారులు ధృవీకరించారు. 15 కేసుల్లో 12 కేసులు కోయంబేడుతో సంభంధమున్నవేనని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. తాజాగా నమోదైన 15కేసులతో కలిసి జిల్లాలో ఇప్పటి వరకూ 126 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. వారిలో ఇప్పటికే 78 మంది పూర్తిగా కోలుకుని డిశ్చార్జ్ కాగా, ముగ్గురు మరణించారు. మిగిలిన 45 మంది ఐసోలేషన్ లో చికిత్స పొందుతున్నారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా కొవిడ్ కేసుల సంఖ్య 2100కి చేరాయి. ఇవాళ ఒక్క రోజే 36 కేసులు నమోదయ్యాయి.

# పట్టణంలో పలు జాగిరి జనరల్ స్టోర్ లపై ఎక్సైజ్ టాస్కోఫర్స్ అధికారులు దాడులు



**(విన్యూస్, పెడన) :** మచిలీపట్నం ఎక్సైజు సూపరెండెంట్ అధికారి ఆదేశాల మేరకు పెడన పట్టణంలో పలు జనరల్ స్టోర్స్( జాగిరి) లలో లో నాసిరకం నల్ల బెల్లం విక్రయాలు జోరుగా సాగుతున్నాయని సమాచారం అందటంతో ఆకస్మిక దాడులు నిర్వహించామని ఎక్సైజు టాస్కోఫర్స్ యస్ఐ నిజాముద్దీన్ అన్నారు ఈ మేరకు ఎస్సై మాట్లాడుతూ ఇటీవల నాటుసారా కు సంబంధించిన తయారీకి కావలసిన నాసిరకం నల్లబెల్లం విక్రయాలు అధిక ధరలతో కొంతమంది విక్రయిస్తున్నారని సమాచారం రావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ దాడులు నిర్వహించామన్నారు పట్టణంలో గల విశ్వ సాంబశివ జనరల్ మర్చంట్స్ మరియు రవితేజ జనరల్ స్టోర్ హరినాథ్ జనరల్ స్టోర్ లో తనిఖీలు నిర్వహించామన్నారు బిల్లు లేకుండా నల్లబెల్లం నిల్వలను గుర్తించామన్నారు రవితేజ జనరల్ స్టోర్స్ లో 420 కేజీలు విశ్వ సాంబశివ జాగిరి జనరల్ స్టోర్ లో 480 కేజీలు హరినాథ్ జనరల్ స్టోర్ లో ఆరు బాక్సు నాసిరకం బెల్లం స్వాధీనం చేసుకున్నామని తెలిపారు తూర్పుగోదావరి జిల్లా ఎర్రవరం నుండి దిగుమతి చేసుకుంటున్నట్టు షాపు యజమానులు తెలిపారని పేర్కొన్నారు ఈ దాడుల్లో దొరికిన మొత్తం బెల్లం నిల్వలను మచిలీపట్నం తమ కార్యాలయానికి తరలిస్తున్నారు తదుపరి వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని తెలిపారు ఈ దాడులలో ఎక్సైజ్ టాస్కోఫర్స్ పీసీలు వేణుగోపాల్ ,ప్రసాద్, బ్రహ్మం, రమేష్ ,తదితరులు ఉన్నారు

# శాంతివర్ధన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 25,000 వేల మందికి పూర్తయిన అన్నప్రసాద వితరణ : దుట్టా రవిబాబు

**(విన్యూస్, హనుమాన్‌జంక్షన్) :** కరోనా లాక్ డౌన్ ప్రభావంతో లారీ డ్రైవర్లు, యాచకులు,నిరుపేదలు వారు పడుతున్న ఇబ్బందులను దృష్టిలోపెట్టుకొనిలి లివై.ఎస్.ఆర్.పార్టీ స్టేట్ పొలిటికల్ ఎడ్వైయిజరి కమిటీ సభ్యులు డాక్టర్ దుట్టాలి లిరామచంద్రరావు కుమారుడు లిడాక్టర్ దుట్టా శాంతివర్ధన్ ట్రస్ట్ పర్యవేక్షణలో గత 46 రోజులుగా హనుమాన్ జంక్షన్ సెంటర్లోలి లిఅన్నసమారాధన కొనసాగుతుంది.అనేకమంది దాతలు స్వచ్ఛందంగా ముందుకువచ్చారు. 46 వ రోజు గురువారం వీరవల్లి సొసైటీ అధ్యక్షులుగాలి లిపనిచేసిన లంక బాబు సురేంద్ర మోహన్ బెనర్జీ అన్న సమారాధన కార్యక్రమానికి తమ విరాళం అందించారు. ఈ రోజు అన్న ప్రసాదవితరణ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఇటువంటి సేవాకార్యక్రమంలో తాను భాగస్వామ్యం అయినందుకు ఆనందం ఉందన్నారు.లి లిడాక్టర్ దుట్టా శాంతివర్ధన్ ట్రస్ట్ చైర్మన్ దుట్టా రవి శంకర్ మాట్లాడుతూ మార్చి నెల 28 వ తేదీ నుండి అన్నసమారాధన కార్యక్రమం జరుగుతుందని ఇప్పటివరకు 25 వేలమందికి పైచిలుక అన్నప్రసాదం పంపిణి చేసినట్లు చెప్పారు.

Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset
Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279